1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

మంగళవారం | ఫిబ్రవరి 25, 2025 | www.navatelangana.com

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : ఎంపీడీవో

నవతెలంగాణ- మిడ్జిల్



ప్రజావాణి కొచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో గీతాంజలి చెప్పారు. సోమవారం ఎంపీటీవో సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి మూడు దరఖాస్తులు వచ్చాయని, ఏ శాఖకు సంబం ధించిన దరఖాస్తులను ఆ శాఖ అధికారులకు ఇప్పిచ్చామని తెలిపారు. ప్రజా వాణికి మండల శాఖ అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆదేశాలు ఉన్న కొన్ని మండల శాఖ అధికారులు హాజరు కావడం లేదన్నారు. కలెక్టర్ ఆదే శాలను పట్టించుకోని మండల అధికారులు, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సిద్ధార్థ, మండల విద్యాధికారి సుధాకర్, ఉప తహసీల్దార్, సిహెచ్ఓ, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఏపీఎం రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యం అందించడమే ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ లక్ష్యం

నవ తెలంగాణ- మిడ్జిల్

పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడం ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులు జయరాజ్ అన్నారు.సోమవారం మండలంలోని వాడ్యాల్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఎదుట ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ , హేబినజర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 300 మందికి ఉచితంగా ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా రక్త పరీక్షలు, బిపి , షుగర్, ఎక్స్-రే,ఈజీ, కంటి పరీక్షలు,అద్దాలు పంపిణీ చేశారు. ఒక గ్రామంలోనే ఇంతమందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు కూడా ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన చెప్పారు.ప్రైవేటు ఆస్పత్రికి వెళ్తే వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు.ఎక్కడో పట్టణాలకు వెళ్లాలంటే పేద ప్రజలకు ఇబ్బంది అవుతుందన్నారు. గ్రామంలోనే ఏర్పాటు చేయాలని పాస్టర్ జాను కోరగా గ్రామంలోనే ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించారు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు పరిమళ రాజు,పరంజ్యోతి, శ్యాంసుందర్, డాక్టర్స్ , భారత్, భక్తసింగ్, మానోజ్ఞ,సంపత్, ఆశ్రయం పారామెడికల్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషియన్స్ కుసుమ,ఫార్మసీ స్వామి, సమూయేలు, నరసింహ,వెంకట్ , సొలొమోన,గ్రామ పెద్దలు శంకర్,విజయ్‌కుమార్,వెంకటేష్‌గౌడ్, వెంకటయ్య, సుకుమార్, పాల్గొన్నారు

కాంగ్రెస్ సేవాదళ్ నాయకులకు సన్మానం.

నవతెలంగాణ -నవాబ్ పేట

కాంగ్రెస్ సేవాదళ్ సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా కాకర్జాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి ఉమర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకైయ్యారు. జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇంచార్జి వాజిద్ మహేక్ లను రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎండి ఉమర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సేవాదళ్ సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్‌సీనియర్ ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి, డీసీసీ మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డికి రాష్ట్ర సేవాదళ్ నాయకులకు, జిల్లా సేవాదళ్ అద్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి కి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ఇంచార్జీ వాజిద్ మహేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మార్చి 8న బ్యాంక్ లిటికేషన్ కేసులు పరిష్కారం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న అధిక మొత్తం బ్యాంకులతో లిటిగేషన్ ఉన్న కేసులను పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా కార్యదర్శి జై ఇందిరా తెలిపారు. సోమ వారం రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. పాపిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ. మహబూబ్ నగర్ జిల్లా మార్చి 8 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా బ్యాంక్ మేనేజర్లు తో సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో మాట్లాడుతూ వచ్చే నెల మార్చి 8 న జాతీయ లోక్ అదాలత్ లో అధిక మొత్తంలో బ్యాంక్ ప్రి లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోగలరని, కోర్టు లో పెండింగ్ లో ఉన్న బ్యాంక్ సంబంధిత సెటిల్మెంట్ కు గుర్తించబడిన కేసులను జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చని చెప్పారు కక్షిదారులను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పకుండా వారి కేసులలో హాజరు అయ్యేవిధంగా కృషి చెర్రుయాలని అన్నారు.

ఫీజుల దోపీడీని అరికట్టాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల లో ఫీజుల దోపిడి అరికట్టాలని అక్రమ అడ్మిషన్లను అడ్డుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారిని అనురాధ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి భాస్కర్, జిల్లా అధ్యక్షులు మారుతీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ్‌లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా పూర్తిగా వ్యాపారమైందన్నారు. గల్లి గల్లికి మోడల్ స్కూల్స్,ఈ టెక్నో , ఫౌండేషన్ ,ఈ-టెక్నో, డిజీ, మెడిసిన్,ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలిం చుకొని యదేచ్చగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యా శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు.ఒకే పాఠశాల పేరుతో సబ్ క్యాంపస్ లను కనీస వసతులు లేకుండానే పాఠశాలలను ప్రారంభిస్తున్నారు. ఉపాధ్యాయ అర్హత లు లేకుండానే టీచర్లుగా నియమించుకుంటున్నారు. రేకుల షెడ్ల నుంచి మొదలుకొని, అప్ స్టేర్ బిల్డింగ్ లలో తరగతి గదులను నిర్వహిస్తున్నారు. ఈ రెండు విద్యా నియమాలకు విరుద్ధమైనవి. విద్యార్థులకు ప్రమాదకరమైనవి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా త్రాగడానికి నీరు, వాష్ రూమ్స్, తరగతి గదులలో ఫ్యాన్లు, వెలుతురు లేకుండానే చీకటి గదుల్లో వేలాది మంది విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తూ నాసి రకమైన విద్యని అందిస్తూ వేలల్లో , లక్షల్లో ఫీజులను విపరీతంగా దండు కుంటున్నారు. మరోపక్క విద్యా సంవత్సరం ముగించక ముందే పాఠశాలు, ఇంటర్మీడియట్ కళాశాలలు చట్ట విరుద్ధంగా కరపత్రాలు,బ్యానర్లు,యాడ్స్ తో ప్రచారం చేస్తూ టీచర్స్ ని, కొంతమంది లను ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ క్యాంపియన్ చేయాలంటూ పంపిస్తున్నారు. దీనిని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు, పేరెంట్స్ ప్రమేయంతో ఫీజులు నిర్దేశించాలన్నారు. ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ పాటశాలల్లో పేరెంట్స్ కమిటీ లు నియమించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాల కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ గా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు చంద్రశేఖర్, ప్రదీప్, శివకుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

కాకర్జాలలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ- నవాబ్ పేట..



మండల పరిధిలోని కాకజ్జాల గ్రామంలో 15 లక్షల రూపాయల అంచనాలతో సీసీ రోడ్డును ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ గ్రామాల అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ మాజీ జిల్లా యువత కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవ్ కాకరజాల ఎండి ఉమర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో చెలరేగిన మంటలు

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మండలం మల్లె బోయినపల్లి గ్రామ శివారు జాతీయ రహదారి 44 పై సలీం ట్రావెల్స్ బస్సు వెనుక టైరు పగిలిపోవడంతో చెలరేగిన మంటలు బస్సు మొత్తానికి అంటుకున్నాది.అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులు అందరూ బస్సు దిగేశారు. బస్సులో ఉన్న ప్రయాణికుల సామాగ్రి అంతా కూడా అగ్నికి ఆహుతి అయింది కానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు బెంగళూరు నుంచి రాత్రి 8 గంటల ప్రాంతంలో. 38 మంది ప్రయాణికులు మరియు ఇద్దరు డ్రైవర్ల తో బయలుదేరిన బస్సు తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న సలీం ట్రావెల్స్ మేనేజర్ జిక్కల చెన్నా రాయుడు ప్రమాద స్థలాన్ని పరిశీలించి ప్రయాణికులకు ఎలాంటి ప్రాణం నష్టం జరగలేదన్నారు. కానీ బస్సులో ప్రయాణించే ప్రయాణికుల సామాగ్రి మొత్తం కాలిపోయిందని, 40 లక్షల అస్తి నష్టం జరిగిందని జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

ప్రజావాణికి 135 దరఖాస్తులు

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

ప్రజావాణి కి వచ్చే అర్జిలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 135 మంది అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణిలో రెవెన్యూ పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ బీసీ. అభివృద్ధి శాఖ,.బ్యాంకింగ్ తదితర శాఖలకు చెందిన అర్జీలు స్వీకరించారు.ప్రజావాణి అర్జీలు పెండింగ్ లేకుండా అధికారులు చూడాలని సూచించారు.అనంతరం జిల్లా అధికారులతో మాటా డుతూ వేసవి కాలం పూర్తి అయ్యే వరకు తాగు నీరు,విద్యుత్ సరఫరాపై మండలంలోని గ్రామాల వారీగా మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారిం చాలని కలెక్టర్ సూచించారు. వేసవిలో విద్యుత్ సరఫరా పీక్ లో ఉన్నందున విద్యుత్ సరఫరా పరిస్థితిని,తాగునీరు సరఫరా లో సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆయా గ్రామాల్లో,పట్టణాల్లో చర్యలు తీసుకోవాలని అన్నారు.వడ దెబ్బ బారిన పడకుండా అధికారులు అవగాహన కలిగించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం ఏర్పాటు చేసి తాగు నీరు,విద్యుత్,వేసవి ఉష్ణోగ్రతల పై సమీక్షించాలని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్‌డీఓ నవీన్,జడ్పీసీఈఓ తదితరులు పాల్గొన్నారు

నవాబ్ పేట : మండల కేంద్రములోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు ప్రజావాణిలో మండల స్థాయి అధికారులు హాజరు అయ్యారు సోమవారం రెండింటిలో ఒకటి పంచాయతీ రాజ్, ఒకటి రెవెన్యూ సంబంధించిన ఫిర్యాదు లు అందాయని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు వాటిని వెంటనే పరిష్క రించాలని సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాసులు, గాయత్రి, ఎంపీఓ బద్రు నాయక్ ,సూపరింటెండెంట్ గోవిందరెడ్డి ఏపీఎం జీవరత్నం, ఏపీఓ జ్యోతి, వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్, విద్యుత్ ఏఈ సంతోష్ ,వైద్య అధికారులు పంచాయతీ రాజ్ శాఖ ఆబ్కారీ శాఖ పోలీసు శాఖ అటవీ శాఖ శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, సంబంధించిన అధికారులు హాజరయ్యారు.

24 నుండి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు : కలెక్టర్

రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యం లో ఈ నెల 24 నుండి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు భారతదేశంలో జరుపుకునే ఒక ప్రధాన కార్యక్రమం. ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం , ప్రజలలో ఆర్థిక అవగాహనను పెంచడం ఈ వారోత్సవాల లక్ష్యమని ఆమె అన్నారు.ఈ సంవత్సరం "లిపొదుపు చేసే మహిళ సాధిస్తుంది ఘనతలి" అనే అంశంపై నిర్వహించనున్నట్లు తెలిపారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కల్వ భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ గ్రామాన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళా మండలి,మహిళా వ్యాపార వేత్తలు,సాధారణ గృహిణి లు మూడు కేటగిరీ లకు చెందిన మహిళలుకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల లో బాగంగా పొదుపు, అప్పు తీసుకుంటే రుణం ఏ సంస్థల నుండి తీసుకోవాలన్నారు. ,ప్రభుత్వ సంస్థల ద్వారానే తీసుకోవాలి,ప్రైవేట్ సంస్థలు,వ్యక్తుల నుండి తీసుకుంటే అధిక వడ్డీలు వసూలు చేసి ఆర్థికంగా నష్టం కలుగుతుందని తదితర విషయాలపై అవగాహన కలిగించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్‌డిఓ నవీన్,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా బీసీ.అభివృద్ధి అధికారిణి ఇందిర,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం,జిల్లా మత్స్య శాఖ అధికారిణి రాధ, రోహిణి పాల్గొన్నారు.



మార్చి 2,3న మతోన్మాదానికి వ్యతిరేకంగా రాష్ట్ర సమినార్

- మహబూబ్ నగర్ లో కెవీపీఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలు
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



మతోన్మాదానికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడానికి రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు తెలిపారు. సోమవారం సిఐటియూ జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు అధ్యక్షతన జరిగింది . ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బీజేపీ 11ఏండ్ల పాలనలో దళితుల జీవితాలు అభద్రతలో దుర్భర దారిద్రంలోకి మారాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో 20శాతం ఉన్న దళితులకు కేవలం ఐదు శాతం మాత్రమే బడ్జెట్ కేటాయింపు చేశారని ఇది దళితుల పట్ల వివక్ష కాదా అని ప్రశ్నించారు.కేంద్ర బీజేపీ పాలనలో 300 రెట్లు దాడులు దౌర్జన్యాల పెరిగాయన్నారు భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడం ద్వారా రిజర్వేషన్లు తొలగించడం ద్వారా అగ్రకుల ఆధిపత్య శక్తులకు అండగా నిలబడాలని బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు అట్టడుగు వర్గాలకు ద్రోహం చేసే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి నేటితరం సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు .జోతిభా పూలే అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించి అంబేద్కర్ జన జాతరలను కుల వివక్ష అంటరానితనం పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావటానికి మహబూబ్ నగర్ సమావేశాలు వేదిక కానున్నాయని ఆయన చెప్పారు.రాష్ట్ర కాంగ్రెస్ పాలనలో కులదురహంకార హత్యలు పెరుగుతున్నాయని చెప్పారు అంబేద్కర్ అభయహస్తం అమలుకు చర్యలు ప్రారంభించాలన్నారు. మార్చ్ 2 3 తేదీలలో కేవీపీఎస్ రాష్ట్ర సయి సమావేశాలు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.ఈ .సమావేశాలలో మార్చి 2న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ప్రారంభిస్తారని, రాష్ట్ర నలుమూలల నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరవుతారని మార్చి 2న జరిగే రాష్ట్రస్థాయి సెమినార్ లో యువకులు విద్యార్థులు విద్యావంతులు వివిధ ప్రజాసంఘాల నాయకులు మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య జిల్లా నాయకులుఎం మనోహర్,ప్రవీణ్ రమేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కారు కొండ శివారులో అనుమతి లేకుండా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ ను కానిస్టేబుల్ అశోక్ గౌడ్ హెూం గార్డ్ గులాం హుస్సేన్ లు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పచెప్పారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ నెంబరు ఏపీ27యుబి2655 గల వాహనం యాజమాని బండ యాదయ్యపై కేసు నమోదు చేసి తహసీల్దార్ కు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఫిల్టర్ ఇసుక సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు.

టన్నెల్ లో ప్రమాదానికి గత ప్రభుత్వమె కారణం.

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సతీష్‌మాదిగ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2014 లో కెసిఆర్ ప్రభుత్వం గత కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సతీష్‌మాదిగ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పదేళ్లుగా ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడం వల్లనే ప్రమాధానికి గురైందన్నారు. పాలమూరు రంగారెడ్డి, కాలేశ్వరం అనే కొత్త ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి కమీషన్‌లు దండుకున్నారు. పాత ప్రాజెక్టులను పండబెట్టారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ ను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లనే దుర్గటన జరిందన్నారు. 90 శాతం టన్నెల్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేసిన మిగతా 10 శాతం పనులను కెసిఆర్ నిర్లక్ష్యం చేసి టర్నల్ ను పడావు పెట్టాడు. టర్నల్ పనులను పడావు పెట్టుట వల్లనే టన్నెల్ నీటి ఊట పెరిగి రాళ్ల లూజై దుర్ఘటన జరిగింది. ప్రస్తుతం టన్నెల్ పనులు మొదలవటం వలన టన్నెల్ లో కదలిన రాళ్ల కూలి సోరంగం మూసుక పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో 8 మంది కార్మికులు ప్రాణాపాయ స్తితిలో సోరంగంలో కొట్టు మిట్టాడుచున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం సోరంగం పనులను నిర్లక్ష్యం చేయుటకు వలన ఈ ప్రమాదం జరిగిందని .ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సర్వ శక్తులు ఒడ్డించి 8 మంది మనుషుల ప్రాణాలు కాపాడుటకు ప్రయత్నం చేస్తుంటే చేతకాని మాజీ మంత్రి కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడని మనోధైర్యం కోల్పోయేలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే .పనులు జరుగుతున్నాయన్న విషయం మరిచిపోద్దని సూచించారు.

జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- కలెక్టరేట్ ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ నిరసన
- మద్దతు తెలిపిన ప్రజాసంఘాలు

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులందరికీ తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది.రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మహబూబ్నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి పలు ప్రజాసంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అర్హులుగా గుర్తించి వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ పట్టణం మౌలాలి గుట్ట వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హత కలిగిన జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిందని వారందరికీ యధావిధిగా ఇండ్లను వెంటనే అప్పగించాలని కోరారు.ఎస్వీఎస్ గుట్ట వద్ద జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్లను యధావిధిగా కొనసాగిస్తూ వారికి పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సీనియర్ జర్నలిస్టులు కొందరికి అన్యాయం జరిగిందని దానిని సరిచేసి అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు గూడు కల్పించాలన్నారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు, చిన్న మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వడంతోపాటు అడ్వర్టైజ్మెంట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బండి విజయకుమార్, కమిటీ నాయకులు మహమ్మద్ రఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి గోపాల్, ఫెడరేషన్ నాయకులు మెట్టుకాడి ప్రభాకర్, ఉమామహేశ్వరరావు, పసుపుల శ్రీనివాస్, ఎంవి రమణ, ముయిజ్ ఖాన్, సీనియర్ జర్నలిస్టులు సాజిదా సికిందర్, వై నర్సింలు, ప్రజాసంఘాల నాయకులు సింగిరెడ్డి పరమేశ్వర్, నల్లవెల్లి కురుమూర్తి, పాతూరి రమేష్, వివిధ మండలాల జర్నలిస్టులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వేసవి రాకముందే దిగుమతి అవుతున్న శీతల పానీయాలు



నవతెలంగాణ-బాలానగర్

వేసవికాలం రాకముందే శీతల పానీయాలు, మంచినీరు బాటిల్స్ దిగుతున్నాయి. ఎక్కడ తయారయ్యాయో ఎవరికి తెలియదు. అందులో ఏమి కెమికల్ కలుపుతున్నారో ఎవరికి తెలియదు. శీతలపానియాలు తంసప్. కోకో కోల, మజా, నిమ్మరసాలాంటివి శీతలపానీయాలు అమ్ముతున్నారు. బాలానగర్ మండల స్టోర్ కేంద్రంలో సోమవారం లారీల కొద్దీ శీతల పానీయాలు దిగుతున్నాయి. అంతేకాకుండా గల్లి,గల్లి కొక కూల్ డ్రింక్స్ క్స్ నిమ్మరసాలు మజ్జిగ తదితర బండ్లు పెట్టుకొని గల్లీ గల్లీలో అమ్ముతున్నారు అందులో ఏమిరా సాయనాలు కలుపుతారో ఎవరికి తెలియదు తాగేటప్పుడు చల్లగా ఉంటాయి ఎప్పుడు ఏమైతదో తెలువదు.తనిఖీ చేసే అధికారులు ఎవరైనా ఉన్నారా ఎక్కడైనా తనిఖీలు నిర్వహిస్తున్నారా బాలానగర్ మండల కేంద్రంలో ప్రతి గ్రామంలో ప్రతి దుకాణంలో ప్రతి వైన్ షాపులో పలు రకాల శీతలపానీయాలు నీళ్లు అమ్ముతున్నారు.

మంజుల, కీర్తిని సస్పెండ్ చేయండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహ బూబ్‌నగర్ జిల్లా రాజా పూర్ మండల కేంద్రం లో ఉన్న కేజీబీవీ పాఠశాలలో పని చేస్తున్న సీఆర్టీ మంజుల, కీర్తి టీచర్లను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, విద్యార్థు లను కులం పేరుతో (చాకలి దాన) (మాదిగ దాన) ఇంటికాడ అన్నం లేక వచ్చారు మీరు అని ఇష్టం వచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నారు. విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు కూడా చేశారు. ఎంఈఓ కి సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు అంటున్నారు. కేజీబీవీ పాఠశాలలో మేము చదువుకోమని చాలామంది విద్యార్థులు ఇంటి బాట పడుతున్నారు.కులం పేరుతో విద్యార్థులను తిట్టిన మంజుల,కీర్తి మేడాన్ని, సస్పెండ్ చేయాలని వారి డిమాండ్ చేస్తున్నారు . సిఆర్టి మంజుల మేడాన్ని మిడ్జిల్ కేజీబీవీ కి ట్రాన్స్ఫర్ చేయడం సరైనది కాదని విద్యార్థి సంఘాలు అంటున్నాయి. విద్యార్థులు చెప్పిన మాటలు ,అధికారులు పట్టించుకోకుండా మంజుల మేడంకి తొత్తుగా పలుకుతున్నారని వారు అన్నారు. మిడ్జిల్ కేజీబీవీ కృష్ణవేణి అనుమతులు లేకుండా రాజపూర్ పోవాలని. అధికారులు వత్తిడి తీసుకొస్తున్నారు. రాజపూర్ సిఆర్టి మంజుల,కీర్తి మేడంని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతున్నాము. మిగతా టీచర్లను యధావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

వ్యక్తిపై ఫిర్యాదు

నవతెలంగాణ -నవాబ్ పేట

ఈ నెల 19 తేదీన రాత్రి ఎనిమిది గంటల సమయంలో మండల కేంద్రం నుండి తన ద్విచక్ర వాహనంపై స్వంత గ్రామం అయిన అమ్మాపూర్ గ్రామానికి వెళ్తున్న అంకూరి కృష్ణయ్య (57) ను ఎదురుగా వస్తున్న మరో వాహన దారుడు నవాబ్ పేటకు చెందిన సమీర్ తన ద్విచక్ర వాహనంపై వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి అని స్థానికులు గమనించి కృష్ణయ్య ను 108వాహనంలో జిల్లా ఆస్పత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లినట్లు సమాచారం అందిన వెంటనే కొడుకు మణికంఠ అక్కడ చేరుకున్నారు, పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స కోసం డాక్టర్ లు హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి పంపగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 10:34 సమయంలో చనిపోయాడని తన తండ్రి చావుకు కారణమైన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొడుకు అంకూరి మణికంఠ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మణికంఠ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- హన్వాడ



మండల పరిధిలోని ఇబ్రహీం బాద్ గ్రామంలో కాలే నర్సమ్మ అనారోగ్యం తో మృతి చెందింది. అ విషయం తెలుసు కున్న మాజీ జడ్పీటీసీ బోడ నరేందర్ ఆమె అంత్యక్రియల కోసం రూ.5వేల అంద జేశారు.కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మాజీ ఉప సర్పంచ్ గోపాల్ పి. నారాయణ రెడ్డి కె సుదర్శన్ రెడ్డి కురుమూర్తి గౌడ్, కావాలి వెంకట్ రాములు యాదయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | ఫిబ్రవరి 25, 2025 | www.navatelangana.com

ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలి
• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవ తెలంగాణ- వనపర్తి
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 66 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

తాండావాసుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -పెబ్బేరు
తండావాసుల కలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి నెరవేర్చారు. పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామ రైతులు, కంచిరావుపల్లి తాండ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్నా బీటి రోడ్డు కల మెగా రెడ్డి వల్లే సాధ్యమైంది. బీటీ రోడ్డు వలన కంచిరావుపల్లి గ్రామ రైతుల పంట పొలాలకు వేల ఎకరాలకు దారి పడడం, తండావాసులు ఎన్నో రకాలుగా ఇబ్బంది పడుతూ వర్షాకాలంలో ఎమర్జెన్సీ సమయంలో కూడా ఆస్పత్రికి కానీ పెబ్బేరు రావడం కోసం చాలా ఇబ్బంది కరంగా ఉండేది. ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఎలక్షన్ సమయంలో మాట ఇచ్చి సంవత్సరం కాలంలోనే ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జరుగుతుంది. రెండు కోట్లకు పైగా నిధులతో ఇటీవలే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం జరిగింది. సోమవారం రోజు బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడంతో కంచిరావుపల్లి గ్రామస్తులు తాండ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి
నవతెలంగాణ -వనపర్తి రూరల్
ఇటీవల జరిగినటువంటి చత్రపతి శివాజీ శోభాయాత్ర కు ఎటువంటి శబ్ద కాలుష్యం లేకుండా డీజే లను ఉపయోగించకుండా సాంస్కృతిక కార్యక్రమాలతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించినందుకు గాను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు అరుణ్ పట్టణ అధ్యక్షుడు నందులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఇక ముందు జరిగే అటువంటి వినాయక చవితి ఉత్సవాలలో, నిమజ్జన కార్యక్రమాలలో మ్యూజిక్ లు డీజే లాంటివి నివారించి, సంస్కృతిక కార్యక్రమాల ఈనటువంటి భజనలు ,చెక్కభజనలు, కోలాటం వంటి వాటిని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. వ్యక్తిగత అభివృద్ధి పెంపొందించుకుంటూ సమాజ సేవలో పాలుపంచుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశం అనంతరం వనపర్తి జిల్లా ప్రజల భద్రతలను కాపాడుతున్న అదేవిధంగా గంజాయి డ్రగ్స్ వంటి వాటిపై ఉక్కు పాదం మోపుతున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు అరుణ్, నంద, ,మల్లికార్జున్ ,అఖిల్, దివాకర్ లు శాలువాతో సన్మానించారు.

బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం.



నవతెలంగాణ- ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణంలో మార్చి ఒకటి నుండి జరగనున్న శ్రీ చర్ల పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి సోమవారం బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకట నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సాయి వెంకట రాఘవ, కార్యదర్శి మణి వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు, రహమతుల్లా, పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన
నవతెలంగాణ -ఆత్మకూరు
ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో సోమవారం గ్రామంలోని గ్రామపంచాయతీ దగ్గర గ్రామంలో గల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు ఎంత విస్తీర్ణంలో ఎలా నిర్ణయించుకోవాలో మొదలగు వివరాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పర్వతాలు, ఎంపీడీవో శ్రీపాద, ఎంపీ ఓ శ్రీరామ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.



హైమాస్ లైట్లు ప్రారంభం
నవతెలంగాణ- వనపర్తి రూరల్
పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి, చీకరు చెట్టు తాండ, వీరాయపల్లి గ్రామాలలో హైమాస్ లైట్లను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాలలో ఏర్పాటుచేసే హైమాస్ లైట్లతో పల్లెలలో వెలుగులు నిండడంతో పాటు కొత్తదనం సంతరించుకుంటున్నాయన్నారు. రెండు లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసినటువంటి లైటులతో గ్రామాలలోని కూడళ్ళు వెలుగులతో నిండిపోతున్నాయని,గ్రామీణులకు ఇవి ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని ఆయన అన్నారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన ఈ లైట్ల నిర్వహణను సక్రమంగా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సిద్దయ్య, తిక్కన్న, రాధాకృష్ణ, తిరుపతి రెడ్డి, నాయకులు చందు, శ్రీశైలం, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి
• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవ తెలంగాణ వనపర్తి
ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మార్చి, 5 నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనుండగా మార్చి, 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. వనపర్తి జిల్లాలో ఈ సారి 12150 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 6457 మంది ఉండగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసేవారు 5693 మంది ఉన్నారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. మార్చి, 21 నుంచి జరిగే 10వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఉంటాయి. వనపర్తి జిల్లాలో మొత్తం 6887 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయనున్నారు. ఇందులో 6853 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 34 మంది ఒకసారి ఫెయిల్ అయినవారు కంపార్ట్మెంట్ పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈనేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన సంబంధిత జిల్లా అధికారులతో పరీక్షల నిర్వహణ పై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడమే కాకుండా ఎలాంటి మాల్ప్రాక్టీస్ జరుగకుండా



చర్యలు తీసుకోవాలని సూచించారుపోలీస్ శాఖ ద్వారా పరీక్షలు జరిగేటప్పుడు 144 సెక్షన్ అమలు చేయడం, జీరాక్స్ కేంద్రాలు మూసి ఉంచటం, ప్రశ్నా పత్రాల తరలింపులో ఎస్కార్ట్ ఇవ్వడం, ఫ్లయింగ్ స్క్వాడ్ కు ఎస్కార్ట్ ఇవ్వడం వంటి చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలను శు భ్రంగా ఉంచటం, తాగు నీరు సౌకర్యం కల్పించాలని, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు.విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా పరీక్షా కేంద్రాల రూట్లలో బస్సులు సకాలంలో నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ (ఇన్చార్జి) యాదయ్య ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డిస్పి కే. ఉమామహేశ్వర రావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 5 ఫిర్యాదులు
నవతెలంగాణ వనపర్తి రూరల్
జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఐదు ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుదారుల నుండి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల యొక్క సీఐలకు ఎస్ఐలకు చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా మీ యొక్క సమస్యలను ఈ ప్రజావాణి కార్యక్రమంలో తెలుపుకోవాలని ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని మీ యొక్క సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా చేసుకోవాలని జిల్లా పోలీసులు ప్రజలకు మరింత దగ్గర అయ్యేలా శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని ఆయన తెలియజేశారు సోమవారం నాడు జరిగినటువంటి ప్రజావాణి కార్యక్రమానికి ఒకటి భూ సంబంధిత ఫిర్యాదులు రెండు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు రెండు భార్యాభర్తల కు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు.



బాల్య వివాహాలపై కట్టుదిట్టమైన చర్యలుండాలి
-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవ తెలంగాణ- వనపర్తి
జిల్లాలో బాల్య వివాహాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.ప్రధానమంత్రి 2015 జనవరి, 22న బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జనవరి, 22 నుంచి మార్చి 8 వరకు మహిళా సాధికారత, అమ్మాయిల సంరక్షణ సాధికారత పై సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నది. అందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు పూర్తిగా అరికట్టడం, అమ్మాయిలకు రక్తహీనత నుండి విముక్తి కల్పించడం, మంచి విద్యాభ్యాసాలు అందించడం జరగాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుచున్నట్లు తెలిస్తే ఎవరైనా సరే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబరుకి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రుల తో పాటు పెళ్లికి సహకరించే వారిపై, పెళ్లి చేసే అర్చకుడు లేదా ఖాజీ, పాస్టర్ ల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ అవసరం అయితే బైండోవర్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వనపర్తి జిల్లాలో ప్రతి వెయ్యి మంది పురుషులలో కేవలం 888 మంది మహిళలు మాత్రమే ఉన్నారని ఈ అంతర్యాన్ని క్రమంగా తగ్గించే ప్రయత్నం చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు.అమ్మాయిల్లో రక్తహీనతను పారద్రోలడానికి వైద్య శాఖ, సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, చిన్న పిల్లల్లో సరైన ఎదుగుదల లేని పిల్లలను ఎన్.ఆర్.సి సెంటరుకు పంపించాలని ఆదేశించారు.



సుకన్య సమృద్ధి యోజన : అమ్మాయిల చదువులు, పెళ్లి కొరకు కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన పథకం తెచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి అమ్మాయి పేరున తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన చేసి ప్రతి నెల కొంత మొత్తం జమ చేస్తే అమ్మాయి యుక్త వయస్సు వచ్చేనాటికి ప్రతి సంవత్సరం 8.6 శాతం వడ్డీతో కలిపి ఇస్తారని ఇది చాలా పెద్ద మొత్తం వస్తుందని తెలియజేశారు.జిల్లాలోని ప్రతి తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ అమ్మాయిల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని కోరారు. అనంతరం బేటి బచావో బేటి పడావో ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య,ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఎస్పీ కే. ఉమామహేశ్వర రావు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి,రాంబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి
• భూమిపూజ చేసి పనులు ప్రారంభం..
• మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి

నవతెలంగాణ - మదనాపురం
గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మదనాపురం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి అన్నారు.మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు చేపట్టేందుకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.గ్రామానికి చెందిన శివరాంరెడ్డి ఇంటి నుండి, చిన్నమన్నెం ఇంటి నుండి సూర్య నారాయణ ఇంటివరకు సీసీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని వారు సూచించారు.సిఆర్ఆర్ నిదులు 16 లక్షలు,ఎన్ఆర్ఈజిఎస్ నిదులు 5 లక్షలు మంజూరు చేయించి గ్రామ అబివృద్ధికి తోడ్పాటు కల్పిస్తున్న దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జూరాల రాములు,డైరెక్టర్ కుర్వ నరసింహులు,నాయకులు సాయిబాబా,తోకలరవి,బ్రహ్మయ్య,మేస్త్రి రాములు,మిద్దె కురుమూర్తి,విష్ణు, పాతమల్లె కురుమన్న,పరుషరాములు,బాలకృష్ణ,ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు రామస్వామి,దేవేందర్ నాయుడు పాల్గొన్నారు.



డబుల్ బెడ్రూం కాలనీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా
నవతెలంగాణ -వనపర్తి రూరల్
వనపర్తి జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా డబుల్ బెడ్ రూమ్ కాలనీల ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి లబ్దిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం కాలనీ నాయకులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, సాయిలీల,సుజాత, సింగోటి, వజ్రాల రమేష్, రఘుచారి, బి.రాము, తోట బాలరాజు లు మాట్లాడుతూ అప్పాయిపల్లి, పీర్లగుట్ట, రాజపేట, పెద్దగూడెం, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య, వీధి దీపాలు, సిసి రోడ్లు, సెప్టిక్ ట్యాంకులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం పేదలకు, రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూం బెడ్ ఇండ్లు



కేటాయించింది కానీ వాటికి కనీస సౌకర్యాలు లేక ప్రజలు అనేక ఆవస్తులు పడుతున్నారని వివరించారు. పెద్దగూడెం గుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించడం వల్ల వారి ఇండ్లలోకి వన్యప్రా ణులు సంచరిస్తున్నాయని, ప్రజలు బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నారని , పీర్లగుట్ట, పెద్దగూడెం డబుల్ బెడ్రూం కాలనీల్లో ప్రహరీ గోడ నిర్మించాలని, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ రోడ్డులో వీధిలైట్లు లేక రాత్రి సమయంలో ప్రజలు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించిన వినియోగంలోకి తీసుకురావకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సెప్టిక్ ట్యాంకులు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే సెప్టిక్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని కోరారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో వీధిలైట్లు, సిసి రోడ్లు, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్య పరిష్కారానికి తక్షణమే నాలుగు బోర్లు వేయాలని వారి కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డిని కాలనీవాసులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్, ఎమ్మెల్యే త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమీర్, నిరంజన్, సురేంద్రబాబు, గన్నోజు రవి కుమారాచారి, వినోద్, చందు, సిద్దయ్య, నరేందర్, గొర్ల రమేష్, భూదేవి, రాములమ్మ, తిరుపతయ్య, పెద్ద కాజా, మైను, నూర్ సమద్, నంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు మెగా సైన్స్ మేళ
నవతెలంగాణ -పాన్గల్
మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామంలో లిటిల్ స్టార్ పాఠశాలలో మెగా సైన్స్ మేళ మేళ నిర్వహించడం జరుగుతుందని కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు ప్రిన్సిపల్ శేఖర్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పానగల్, కోడేరు, వీపనగండ్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు మెగా సైన్స్ మేళ తిలకించేందుకు విద్యార్థులు హాజరు కావాలని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పీ , గిరిధర్ రావు డీఈవో, అబ్దుల్ గని పానగల్ ఎంఈఓ శ్రీనివాసులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు హాజరయ్యే విద్యార్థులకు బస్సు సౌకర్యంతో పాటు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అదనపు కలెక్టర్ సేవలు అమోఘం : కలెక్టర్
నవ తెలంగాణ వనపర్తి
వనపర్తి జిల్లాలో సంచిత్ గంగ్వార్ అదనపు కలక్టర్ స్థానిక సంస్థల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రశంసించారు. 16 డిసెంబర్, 2023 నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గా బాధ్యతలు నిర్వర్తించిన సంచిత్ గంగ్వార్ ఈ నెల 21న అదనపు కలక్టర్ గా నారాయణపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం



వనపర్తి ఐ .డి. ఓ.సి సమావేశ మందిరంలో సంచిత్ గంగ్వార్ కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో గాని స్థానిక సంస్థల నిర్వహణలో గాని చాలా బాగా పనిచేశారని కొనియాడారు. జిల్లా కలెక్టర్ తరఫున, రెవెన్యూ, జిల్లా అధికారులు, మండల అధికారుల తరఫున సంచిత్ కు శాలువాలు, పూల మొక్కలతో ఘనంగా సన్మానం చేశారు. బదిలీ పై వెళుతున్న సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ పోస్టింగ్ తీసుకున్నాక మొదటగా వనపర్తి జిల్లాలో విధులు నిర్వహించడం జరిగిందని, చాలా విషయాలు నేర్చుకోవడం జరిగిందన్నారు. అధికారులు అందరూ బాగా పనిచేసి సహకరించడం వల్ల సమర్థవంతంగా పనిచేయడం జరిగిందని తెలిపారు.

అక్రమ కట్టడాలపై సీపీఐ బహిరంగ లేఖ
నవతెలంగాణ- ఆత్మకూరు.
నోటీసులు ఇచ్చిన ఆగని కబ్జాలు. చోద్యం చూస్తున్న మున్సిపల్ శాఖ. చర్యలు తీసుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి. . కె.విజయరాములు అన్నారు. భూ కబ్జాదారుల మాఫియా మాయా జాలంలో ఆత్మకూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రోడ్లకు కూడ వదలడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు ధ్వజమెత్తారు.సోమవారం ఆత్మకూరు మున్సిపాలిటీ ఎదుట అక్రమ కట్టడాలపై సిపిఐ బహిరంగ లేఖను విడుదల చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కే. విజయరాములు మాట్లాడుతూ ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అమరచింత మెయిన్ రోడ్డు పక్కన 504,505 సర్వే నంబర్లలో ప్లాట్లకు సంబంధించిన ఇరవై ఫీట్ల రోడ్డుపై ప్రముఖ రాజకీయ నేత,మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాస్ అక్రమంగా భవనం నిర్మించడానికి పిల్లర్లు నిర్మించడం చాలా బాధాకరమని అన్నారు. ఇట్టి అక్రమ కట్టడాలపై సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తే కమిషనర్ నోటీసులు జారీ చేశారని కానీ అక్రమ కట్టడాల నిర్మాణం మాత్రం ఆగడం లేదని



వాపోయారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్న ప్రభుత్వాధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు లేవన్నారు. ప్రభుత్వ స్థలాలు భూములు అన్యాక్రాంతం అయితే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని ప్రభుత్వం చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం విచారకరమన్నారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్థలాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీహరి, అబ్రహం, మోష, భాస్కర్, కుతుబ్, సురేష్, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ,ఆర్.ఎస్, కుమార్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | ఫిబ్రవరి 25, 2025 | www.navatelangana.com

శివస్వాములకు అన్నదానం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

శివ దీక్ష భూని 30 రోజులు కట్టిన దీక్షతో ఉన్న శివ స్వాములు సోమవారం మండల కేంద్రంలోని మార్కండేయ గుడిలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివదీక్ష భూనిన శివ స్వాములకు పడిపూజ కార్యక్రమాన్ని, ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించి శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం మాజీ ఎంపిటిసి బెట్టరీ రేణుక నాగరాజు దంపతులు నిర్వహిస్తూ వచ్చారు. అవసరం కూడా ఆ పుణ్య దంపతులు శివ స్వాము లైన 20 మంది స్వాములకు, 300 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. శివ స్వాములైన వారు ఉమాశంకర్, రమేష్, కురుమూర్తి ,శంకర్, . ఉదయ్, శ్రీశైలం, పుణ్య దంపతులకు, పిల్లలకు,కుటుంబానికి ఆయురారోగ్యాన్ని, ప్రసాదించాలని శివ స్వాములు భగవంతుని కోరారు.

వ్యవసాయానికి సాగునీరు అందించాలి

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని కొన్ని గ్రామా లకు కే ఎల్ ఐ కాల్వ ద్వారా సాగునీరు ఆగిపోయిందని రైతులకు సాగునీరు విడుదల చేసి వ్యవసాయానికి అందించాలి అని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యనాయక్ అన్నారు. మండల పరిధిలో ని కంసానిపల్లి, కంసానిపల్లీ తండా, కొరిటికల్, తాడుర్, తిప్పాపూర్, ఉప్పునుంతల సుమారు 10గ్రామాలకు సాగు నీరు రాక, పంట పొలాలు ఎండిపోతున్నాయి. అధికారులు సాగు నీరు విడుదల చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ్య నాయక్, మండల కార్యదర్శి చింతల నాగరాజు లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కే ఎల్ ఐ కాల్వ ద్వారా సాగు నీరు ను ఆధారం చేసుకొని మొక్కజొన్న, వరి, వేరు శనగ పంటలు రైతులు వేసుకున్నారు. సాగు నీరు రాక పోతే పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంది. కాబట్టి సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

గుండాలలో అన్నదాన ఏర్పాట్ల పరిశీలన..



నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 26 నుండి 15 రోజులపాటు నిర్వహించనున్న అన్నదాన ఏర్పాట్లను అన్నదాత , కాంగ్రెస్ పార్టీ నాయకులు, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ సోమవారం ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం గుండాల ఆలయం వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దేవాలయ అభివృద్ధికి రూ. 10 లక్షలతో ప్రకారం మండపం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం అన్నదానంతో పాటు ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ అరుణ్ నాయక్, నిర్వాహకులు సింహారెడ్డి , మండలి శ్రీను , మల్లేష్ యాదవ్, ఆలయ పూజారులు శివ , సంతోష్, నరహరి, సురేష్ , తదితరులు ఉన్నారు.

గుండాల ఆలయానికి విగ్రహాలు అందజేత..



నవతెలంగాణ- వెల్దండ

ప్రసిద్ధ దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న గుండాల అంబరామలింగేశ్వర స్వామి దేవాలయానికి కల్వకుర్తి మాజీ కౌన్సిలర్ కుడుముల కిషోర్ రెడ్డి - చైతన్య దంపతులు సోమవారం పంచలోహ ఉత్సవ విగ్రహాలను ఆలయ అర్చకులకు అందజేశారు. పంచలోహంతో తయారుచేసిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను అలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో ఉంచారు. ఈ సందర్భంగా కళ హోమం , రుద్రాభిషేకం నిర్వహించి పల్లకి సేవతో ఆలయ ప్రదక్షిణ చేసి దేవాలయానికి అందించారు. ఆలయ అర్చకులు విగ్రహ దాతలను వేద ఆశీర్వాదనం అందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు విజేందర్ రెడ్డి , దేవాలయ వైస్ చైర్మన్ అరుణ్ కుమార్, ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ, సంతోష్ శర్మ, నరహరి శర్మ , సురేష్ శర్మతోపాటు తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..

- ఊరుకొండలో వారాంతపు సంత ప్రారంభం.
- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి.



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకుని పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఎండి.ఆరీఫ్ అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపం నుండి నేతాజీ చౌక్ వరకు ఊరుకొండలో నూతనంగా వారాంతపు సంత నిర్వహించేందుకుగాను పలు ఏర్పాట్లను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఊరుకొండ మండల కేంద్రంలో ప్రతి శనివారం వారాంతపు సంత నిర్వహించేందుకుగాను సొంత కట్టులతో పలు అభివృద్ధి ఏర్పాట్లను దగ్గరుండి నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు వారాంతపు సంతను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ.ఆరిఫ్, నాయకులు మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, మాజీ వార్డ్ నెంబర్ కిట్టు, ప్రసన్నకుమార్, మహమూద్, బాలయ్య, లక్ష్మయ్య నరసింహ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి..

- కాంగ్రెస్ నాయకులు.

నవతెలంగాణ -ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటున్న జననేత, ఆపద్బాంధవుడు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం ఊరుకొండ మండలం జకినాలపల్లి గ్రామానికి చెందిన తలసాని కృష్ణా రెడ్డి(55) అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు. జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి, తక్షణ సహాయం కింద 5వేల ఆర్థిక సాయం మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, చంద్రయ్య, మహేష్, నరేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కష్ణ...

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిశలు బడుగు బలహీన వర్గాలు పేదలు, ఉద్యోగ, కార్మిక, రైతు విద్యార్థి, మహిళల హక్కుల కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ రాష్ట్ర కమిటి సభ్యులు ఏ. పరిపూర్ణం డిమాండ్ చేశారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. వేతనాలు లేని జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని ప్రభుత్వం వారికోసం ప్రత్యేకమైన విధాన నిర్ణయాన్ని ప్రకటించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనేక ఒడిదుడు కుల మధ్య వత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్ హెల్త్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే





మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మౌళిక సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయన్నారు. ఈనేపథ్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు వినిపించాలని అన్నారు.. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని లేనిచో జర్నలిస్టుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు.కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్రయ్య ప్రధాన కార్యదర్శి కాలూరు శ్రీను, టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాస్కర్. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టులు ఎస్. పి. మల్లికార్జున, సాగర్, కారంగి, గోవింద్, జల్లాపూరం సురేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి బాదం పరమేష్ ,భాను ప్రకాష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు కోల్పోయిన బాధితుల కు న్యాయం చేయాలని వినతి

నవతెలంగాణ- వంగూరు

తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకత్వం సమక్షంలో చర్చలు జరగగా తాహసీల్దారు మాట్లాడుతూ 20 రోజులలో బాధితులకు ఇండ్ల స్థలాలు కేటాయించి వారిని ఆదుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడం తో మండల కేంద్రంలో చెరుకుపల్లి చౌరస్తా యందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న బాధితుల దీక్షలను డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట ఎమ్మెల్యే చొరవతో తహసిల్దార్ ఉపతాహసిల్దార్ ఇచ్చిన హామీతో దీక్షను విరమింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు బి ఆంజనేయులు, చింత ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు, చారకొండ ఏరియా కమిటీ కార్యదర్శి బి బాలస్వామి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి, నిర్వాసితుల పోరాట కమిటీ అధ్యక్షులు గ్యార రాజు ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక సంపాదకులు కే వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా నాయకులు టి కిషోర్, సిపిఐ తాలూకా నాయకులు పరుశరాములు, డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, సీపీఐ(ఎం) నాయకులు మానుపాటి వెంకటయ్య బాధితులు అశోక్ రెడ్డి వెంకటమ్మ, గుండె బాలనారి, అనసూయమ్మ నల్ల రాములమ్మ సుమతమ్మ లాలమ్మ నల్ల కిరణ్ గ్యార లింగమయ్య తదితరులుతదితరులు పాల్గొన్నారు.



శివ స్వాముల ఇరుముడి



నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని బుదార్ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో గ్రామానికి చెందిన శివ స్వాములు సోమవారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాములకు వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి దంపతులు , సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ దంపతులు పడిపూజ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీశైలం యాత్రకు వెళుతున్న శివ స్వాములకు జేగుడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్నయ్య యాదవ్ శాలువాలతో సంబంధించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

పొలంపాస్‌బుక్, ఐదు ప్లాట్ల డాక్యుమెంట్స్ మిస్సింగ్

నవ తెలంగాణ- ఇటిక్యాల,

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం మాదోడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆర్టీసీ ప్రయాణంలో తమ పొలం పాస్ బుక్ తో పాటు ఐదు ప్లాట్లకి సంబంధించిన డాక్యుమెంట్లు పోగొట్టుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే రాజోలి మండలం మాన్దొడ్డి గ్రామానికి చెందిన తిరుమలేష్ తండ్రి సుంకన్న ఆయన అత్త మామ ఊరు ఆర్.గార్లపాడు నుండి బయలుదేరి సమయంలో పొలం పాస్ బుక్కు ఐదు ప్లాట్ లకు సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకొని పల్లెపాడు, గద్వాల మీదుగా ఎరవెల్లి చౌరస్తా వెళ్లాల్సిన తిరుమలేష్ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎర్రవల్లి చౌరస్తాలో బస్సు దిగే సమయంలో ఆయన దగ్గరున్న పాస్ పుస్తకంతో పాటు డాక్యుమెంట్స్ మార్గమధ్యలో మిస్సయినట్టు తెలిపారు.పట్టా పాస్‌బుక్ నెంబర్: 2100040375, ప్లాట్ లకు సంబంధించిన డాక్యుమెంట్స్ నెంబర్స్: 1) 507/19, 2) 3974/2017, 3) 6862/ 2019, 4)244/2023, 5)861/ 2022 నంబర్స్ గల ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఏక్కడ వెతికిన దొరకకపోవడం వల్ల కోదండపూర్ పోలీస్ స్టేషన్లో కంప్లేట్ చేస్తూ తిరుమలేష్ కి సంబంధించిన పాస్ బుక్, డాక్యుమెంట్స్ సమాచారాన్ని సేకరించి తిరుమలేష్ కుటుంబం కండగా ఉండాలని ఆయన కోరారు.

చిన్నారెడ్డి పై విరుచుకుపడ్డ గోపాల్ పెట్ మాజీ ఎంపీపీ

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని తరుణి బంకెట్ హాల్ లో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో గోపాల్పేట్ మాజీ ఎంపీపీ ప్రభావతి మాట్లాడుతూ. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మతితప్పి మాట్లాడుతున్నాడని నా భర్త సత్య శీలా రెడ్డిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడాలని అందుకుగాను నేను ఈ సందర్భంగా మాట్లాడవలసి వస్తుందని ఆమె అన్నారు, శవాలపై చిల్లర ఏరుకుతినే సత్యశీల రెడ్డి కి రాజకీయ భిక్ష పెట్టానని విమర్శించడం సరైనది కాదని, నాకు నా భర్తకు భగవంతుని కృపతో రాజకీయ పదవులు లభించాయతప్ప నీలాంటి వ్యక్తుల వల్ల కాదని ఆమె అన్నారు. మాలాంటి ఎంతోమంది కష్టపడితేనే నువ్వు ఎమ్మెల్యేగా, మంత్రి పదవులు అనుభవించవే తప్ప పార్టీ కోసం కష్టపడిన వారిని ఏనాడు పట్టించుకోలేదని ఆమె అన్నారు. నేటికీ నేను నా సొంత గ్రామం కొలికే పహాడ్ లో ఎంతోమందికి అన్నం పెడుతున్నానని నీవు నీ సొంత గ్రామం తిరుమలపురంలో ఒక్కరికైనా భోజనం పెట్టేవాని ఆమె ప్రశ్నించారు. పోలికే పహాడ్ డ్ ను ఏకగ్రీవం చేసినావు అని అన్నావు అది నా గ్రామ ప్రజల దీవెన తప్ప నీ గొప్పతనం లేదని ఆమె అన్నారు. నువ్వు మా ఊరిలో ఏకగ్రీవం చేయడం కాదు మీ తిరుమలపురంలో ఏకగ్రీవం చేసి నీ విజ్ఞతను నిరూపించుకోవాలని ఆమె సవాల్ విసిరారు. జీవితకాలం రాజకీయం చేసేందుకు వనపర్తి నియోజకవర్గం మీ జాగిరి కాదని 40 ఏళ్ల రాజకీయంలో నేడు కొత్త వ్యక్తులకు అవకాశం వస్తే చూసి ఓర్వలేక ఆపసోపాలు పడుతున్నామని అన్నారు. నిన్ను నమ్ముకున్న నాయకులందరూ ఆస్తులు కోల్పోయారు కానీ నీవు మాత్రం వందల ఎకరాలు సంపాదించుకున్నామని. ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసే వ్యక్తులకు పదవులు దక్కలేదు కానీ నీ కుమారుడికి పదవులు ఏ విధంగా కట్టబెడుతున్నావో ప్రజలకు చెప్పాలని ఆమె సవాల్ విసిరారు. నీ కుమారుడి కంటే ఎంతోమంది సీనియర్లు పార్టీ కోసం పనిచేసేవారు మీకు కనబడతలేరా అని ఆమె ప్రశ్నించారు. వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మేగారెడ్డి 14 నెలలోనే 850 కోట్లు అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకువచ్చారని ఆమె గుర్తుకు చేశారు మంత్రి పదవులు దక్కితే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని నేడు అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నామని ఆమె అన్నారు. నడవ చేతకాని 70 ఏళ్ల వయసు గల నీవు నాయకులను కార్యకర్తలను సర్వనాశనం చేసి నీవు నేడు పదవులు అనుభవించడం నీ స్వార్థ రాజకీయానికి ఓ తార్కానమని ఇప్పటికైనా స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధిలో పోటీపడి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు సహకారం అందిస్తే బాగుంటుందని, అప్పుడే నిన్ను నియోజకవర్గ ప్రజలు అభిమానిస్తారు ప్రేమిస్తారని మరోసారి నా కుటుంబం జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు, అనంతరం విజయసాయిరెడ్డి, వనపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, లక్కాకుల సతీష్, టౌన్ ప్రెసిడెంట్ విజయ చందర్, సత్య షీలా రెడ్డి, శరవందలు మాట్లాడుతూ. పార్టీ కొరకు పార్టీ ప్రతిష్టను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు దిగదర్చాడని, కేవలం స్వార్థం కొరకే చూశాడా తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించలేదని తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా నిలబడి నాలుగుసార్లు గెలిచి మంత్రి పదవులు వచ్చినా కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించలేదని కేవలం మేఘారెడ్డి మీద దృష్టి పెట్టి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తూ టిఆర్ఎస్ నాయకునితో, రావుల చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి మెగా రెడ్డిని విమర్శించడం పనిగా పెట్టుకున్నావే గాని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా ఉండి నియోజకవర్గానికి నిధులు తేవలసింది పోయి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించడం నీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కు ఇది తగునా అని ఇకనైనా నియోజకవర్గానికి అభివృద్ధికి సహకరించాలని గత ఎన్నికలలో ఇతర నాయకులతో కలిసి పార్టీ ప్రతిష్టను దిగజార్చడానికి ఇతరులతో పైసలు తీసుకున్నవి తగినటువంటి ఆధారాలు మాతో ఉన్నాయని ఇకపై ఎలాంటి ఆరోపణలు చేసిన వాటిని బయటికి తీస్తామని వారన్నారు.

కోనసాగుతున్న టన్నెల్ ప్రమాద సహాయక చర్యలు

గత మూడు రోజులుగా రాత్రి - పగలు కొనసాగుతున్న సహాయక చర్యలను



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ ప్రమాద ఘటనలో సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వ ఆదేశాలననుసారం, సంఘటనా ప్రదేశానికి చేరుకొని గత మూడు రోజులుగా రాత్రి - పగలు కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఉన్నత అధికారుల బృందం...గత మూడు రోజులుగా టన్నెల్ వద్దనే సీఎండీ శ్రీ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్, శ్రీ ఈ. శ్రీధర్ ఐఏఎస్ హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్ ఉన్నారు.





వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ - నారాయణపేట

ఆర్థిక అక్షరాస్యత ఐశ్వర్యానికి బాట వేస్తుందని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు గాను ఆర్బిఐ వారిచే ప్రచురించబడిన పోస్టర్లను కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్డిఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ తేదీ ఫిబ్రవరి 24 నుండి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలు ముఖ్యంగా మహిళలను మూడు వర్గాలుగా గుర్తించి జీతాలు తీసుకొనే వారు, వ్యాపారాలు చేసే వారు, గృహిణులను ఉద్దే శించి ఆర్థిక అక్షరాశ్యత కేంద్రాలు, బ్యాంకుల ద్వారా పలు కార్యక్ర మాలు నిర్వహి ంచడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక అక్షరాశ్యత ఐశ్వర్యానికి బాట వివిద రకాల సురక్షితమైన పొదుపు మార్గాలను ఎంచుకొని భవిష్యత్తు ఆర్థిక అవసరాలకు తగ్గట్టు పొదుపు చేసుకోవడం ద్వారా వారు ఆర్థికంగా బలప డతారని, పొదుపు చేసే వనిత సాధిస్తుంది ఘనత అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్, కలెక్టర్ ఆఫీసు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 8 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని,లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని,ఎలాంటి ఆవేశాలకు లోను కారదని ఫిర్యాదు దారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించిసరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుతం అధు నాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

మార్చ్ 8న జాతీయ లోక్ అదాలత్



నవతెలంగాణ - నారాయణపేట

సోమవారం సాయంత్రం 5 :00 గంటలకు కార్యనిర్వాహక చైర్మన్, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ వారిచేత జరిగిన వర్చ్యువల్ ఇంటరాక్షన్ మీటింగ్ జరిగిన తదుపరి జిల్లా కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారా యణ పేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీ శనివారం జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజి మార్గమే రాజ మార్గం అని, వివాదాలను విడనాడడం మెరుగైన సమాజాన్ని నిర్మిద్దామని, జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని తమ కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందన్నారు. తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, టెలిఫోన్, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇతర రాజీ పడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు కక్షి దారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదు ర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసా గించాలని సూచించారు. రాజీ పడదగు కక్షి దారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని, జిల్లా వ్యాప్తంగా రాజీ పడదగు పెండింగ్ కేసులను పరిష్క రించుటకు తగినన్ని బెంచీలను ఏర్పాటు చేసి, కక్షిదారుల సమయం వృధా కాకుండా, ఎటువంటి నిరుత్సాహానికి గురికాకుండా, వీలై నంత త్వరలో కేసు పరిష్కరించబడేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ అధికారులకు అన్ని పోలీస్ స్టేషన్లకు ఇది వరకు ఇచ్చిన 6,500 కేసులను టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90 నుంచి 100% వరకు రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరు తమవంతుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకరించి, కక్షిదారులకు లోక్ అదాలత్ వలన కలిగే మేలును మీ వంతుగా, మీ శైలిలో తెలపాలని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కోరారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైనా, సందే హాలకైనా, ఏదేని న్యాయ సహాయం కోసమైనా న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల మరింత సమాచారం కోసం 15100 నంబర్ కు కాల్ చేసి, సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఆరగిద్ద గ్రామంలో సోమవారం జరిగిన కురువ వెంకటన్న కుమారుడి రిసెప్షన్ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంగడి బసవరాజ్, తప్పెట్ల మోరుసు తిమ్మప్ప గౌడ్, శ్రీను, కోళ్ల తిమ్మప్ప, వీరేష్ గౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : ఏఎస్ఐ

నవతెలంగాణ - మక్తల్



ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు.. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దండు ఎక్స్ రోడ్ ప్రధాన రహదారి పై ఏఎస్ఐ శంకరయ్య ఆధ్వర్యంలో సోమవారం విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ వాహన దారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వివాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని , చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని పేర్కొన్నారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

తెలంగాణ విభజన హామీలు గాలికి..

- టీ.సాగర్ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

నవతెలంగాణ - నారాయణపేట

బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీ పేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తదితర కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ లో ప్రస్తావించలేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమీటీల ఆద్వర్యంలో, గోపాల్ అద్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు టీ. సాగర్ ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. వ్యవసాయ రంగంలో సబ్సీడీల తగ్గింపు, జాతీయ గ్రామీణ ఉపాధికి సరిపడు నిధులు కేటాయించక పోవడం దారుణమన్నారు. ఆకలిలో 105 వ దేశం, సెంద్రీయ పంటలకు వెళ్లితే పంటకు దిగుబడి తగ్గుతుందని, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశవ్యాప్తంగా లక్ష మంది ఆత్మ హత్యలు జరిగాయన్నారు. వ్యవసాయ పరిశోధనను ప్రైవేట్ వారికి అప్పజెప్పేందుకు నిర్ణయించారని, ఉపాధి హామీ పథకంకు అరకొర నిధులు రూ.86 వేల కోట్లు కేటాయించారని, కనీసం రూ.3 లక్షల కోట్లు కేటా యించారని పేర్కొన్నారు. బడా పారిశ్రామిక వేతలకు 22 శాతం పన్ను ఉద్యోగస్తులకు మాత్రం 30 శాతం పన్ను వేస్తు న్నారన్నారు. దేశం 1 శాతం మంది జనాబా ఉన్నా సంపన్నులకు 40 శాతం సంపద కేంద్రీకరించబడిందన్నారు. బీమా కంపెనీలకు 25 శాతం పంటల బీమా డబ్బులు వేస్తుందని విమర్శించారు. 22 మంది నుంచి 200 మంది ట్రిలియన్లయ్యరు, తప్పా దేశంలో పేదరికం నిర్మూలించబడలేదన్నారు. 18 శాతం ముడి చమురు తగ్గిన పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గడం లేదని, మిర్చి రేటు క్వింటాల్‌కు రూ. 50 వేల నుంచి రూ. 15 వేలకు పడిపోయిందని అన్నారు. పత్తి,ధర లు తగ్గాయని, ఏయే ధరల స్థిర నీజరన నిధులు కేటాయిం చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పప్పు, నూనేలు విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయని,14 రకాలా



చౌక ధర దుకాణాల ద్వార అందివ్వాలన్నారు . కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకార్యాలపై పట్టించుకోలేదన్నారు. ఈ సదస్సులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామ రెడ్డి,

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంజిలయ్య గౌడ్, బాల్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏఐ బోధన : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

ఏఐ ఆధారిత అభ్యసనం ఎఫ్ఎల్ఎన్ సాధనలో మెరుగ్గా వినియోగించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. జిల్లాలో పైలట్‌గా ఎంపిక చేయబడ్డ 10 పాఠశాలల్లోని 114 మంది విద్యార్థులకు ఏ ఐ ఆధారిత అభ్యసనం అందించేందుకు సోమవారం ఆయా పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ఏ ఎక్స్ ఎల్ కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో ల్యాబ్ ప్రారంభిస్తూ విద్యార్థుల అభ్యసనను మరిం త ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్ గా నిర్వహించుటకు ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందని, దీని ద్వారా విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ వారికి తగ్గ అభ్యాస కృత్యాలను జన రేట్ చేయడం ద్వారా విద్యార్థుల్లో అభ్యసనం పట్ల మరింత ఉత్సుహకత ను కలిగించేలా బోధన జరప వచ్చని అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లో ముచ్చటిస్తూ ఇలాంటి నూతన ఒరవడిని మన జిల్లాలో ప్రారంభించడానికి చిన్నారుల ఉత్సాహమే ప్రేరణ అని, పిల్లలు నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించాలని అన్నారు. ఎంపిక చేయబడ్డ 10 పాఠశాలల్లోని మూడు, నాలుగు, ఐదు తరగతి విద్యార్థులకు వారానికి రెండు రోజులపాటు 45 నిమిషాల అభ్యసనం కంప్యూటర్ లాబ్ ద్వారా



నిర్వహిస్తామని డిఈవో గోవింద రాజులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉపాధ్యాయుల శిక్షణను పూర్తి చేయడం జరిగిందని, ఆయా పాఠశాలలకు నాలుగు కంప్యూటర్లను ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ను కలెక్టర్ సౌజన్యంతో అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ముడుమాల్ ,గుడెబలూర్, కర్ని, శివాజీ నగర్ నారా యణ పేట, కొల్లంపల్లి, కంసాన్ పల్లి, పల్లెర్ల, నిడిజింత, గుండుమాల్, నాచారం పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రయోగా త్మకంగా ప్రారంభించడం జరిగిందని, ఉపాధ్యాయులను నిరంతరం సంబంధిత ఎంఈవో లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజు వాగా సమీక్షిస్తారని ప్రతివారం విద్యార్థుల అభ్యాసనను డాష్ బోర్డు ద్వారా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని విద్యాసాగర్ తెలిపారు. కంప్యూటర్ల ప్రారం భోత్సవానికి అవసరమైన కంప్యూటర్లను ఆయా పాఠశాలలకు అందించడం జరిగిందని స్కూల్ గ్రాంట్ నుంచే ఇంటర్నెట్ కనెక్షన్ ను పొందా ల్సిందిగా తెలి పారు. ఈ అవకాశాన్ని ఆయా పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు వినియో గించు కుంటారని తెలియ జేస్తూ విద్యార్థులను అభినందించారు. కార్యక్ర మంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠ శాల కమిటీ చైర్మన్, ప్రధానో పాధ్యాయులు బాల రాంనాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ జీతాలను చెల్లించాలి : టీయూసీఐ

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లిం చాలని టీయూసీఐ ఆధ్వర్యంలో నారాయణపేట డీపీఓకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు ఎస్.కిరణ్, బీ.నర్సిములు మాట్లాడుతూ 2016 సంవత్సరంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం ఆ తీర్పును వెంటనే గ్రామ పంచాయతీ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడు తుంటే వారికి నాలుగు నెలల నుంచి జీతాలు అందక అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరిం చవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయని విమర్శించారు. జీపీ కార్మికులకు శ్రమ కు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని అన్నారు. మున్సి పాలి టీలో, గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం16,500 చెల్లిస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం రూ. 9,500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ వేతనాలు ప్రతి నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతు న్నార న్నారు. దీంతో కుటుంబ పోషణ భారమై కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానం పేరుతో అనుభవం లేని పనులు చేయించడం వలన అనేక మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి



చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పిం చడం లేదన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామ పంచాయతీ కార్మికు లకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటా యించాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈ ఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌక ర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద రూ.5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచా యతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు ఎదురింటీ నర్సిములు, బోయిన్ పల్లి రాము, రామ్ చందర్, సాయిలు, కిష్టప్ప, నాగప్ప, తిరు మలేష్, దస్తప్ప, భారతమ్మ, నర్సమ్మ, మంగమ్మ, కాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు రోడ్లతో.. ఇబ్బందులు

- రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ
- ఇబ్బందుల్లో ప్రజలు, వాహనదారులు
- సంబంధిత అధికారులు స్పందించాలి





నవతెలంగాణ - మక్తల్

వ్యాపార పరంగా మక్తల్ అభివృద్ధి చెందుతున్న పట్టణంలో ట్రాఫిక్ సమస్య పట్టణ వాసులను వేధిస్తోంది. ఈ సమస్య రోజురోజుకు జఠిల మవు తున్నా పరిష్కార చర్యలు అంతంత మాత్రం గానే ఉన్నాయి. పెరుగుతున్న జనాభా.. వాహనాల సం ఖ్యకు అనుగుణంగా పార్కింగ్ స్థలాలు లేవు, పట్టణ జనాభాతో పాటు, పరిసర గ్రామాల నుంచి వివిధ పనులకు నిత్యం వేలాది మంది జిల్లా కేంద్రానికి రాకపోకలు కొనసాగిస్తుంటారు. దీనికి తోడు వందల సంఖ్యలో ఆటోలు, జీపులు నిబంధ నలకు విరుద్ధంగా పట్టణంలో తిరుగుతున్నాయి. ప్రైవేటు కార్యాల యాలు, వారంతపు సంతలు, వ్యాపార సంస్థలు, హెూటళ్లు, బ్యాంకులు, ఆసుపత్రులు తది తర ప్రాంతాలలో వాహనాలు నిలిపే ందుకు సరైన స్థలం లేదు. సెల్లార్ పార్కింగ్ సదుపా యం లేక పోవడం, రోడ్లపైనే వాహనాలు నిలుపుతుండటంతో పలు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న దుకాణాలలో జనం రద్దీ విపరీతంగా ఉంటు ంది. అక్కడ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ప్రజలకు, వాహనదారులకు నిత్యం అవస్థలు పడే పరిస్థితి. రోడ్డుపైనే మోటర్ బైక్‌లను పార్కింగ్ చేస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి దాపురించింది. వ్యాపారం కోసం వ్యాపారస్తులు బహుళ అంత స్తులను అన్ని హంగులతో నిర్మి స్తున్నారు. అయితే సూపర్ మార్కెట్ దుకాణాల వద్ద వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ స్థలాన్ని కేటా యించక పోవడం గమనార్హం. సూపర్ మార్కెట్ ,పెద్ద దుకా ణాలు నిర్మించాలంటే ముందుగా పార్కి ంగ్ స్థలం ఉండాలి. పార్కింగ్ స్థలం వదలకుండానే దుకాణాలు నిర్మిస్తున్న పరిస్థితి. దీంతో ఆక్రమణలకు గుర వుతున్న మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తూ పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. నిషేధిత స్థలంలో పార్కింగ్ చేశారంటూ ట్రాఫిక్ పోలీసులు వాహన దారులకు చలాన్లు వేస్తున్నారు.

సమస్యాత్మక ప్రాంతాలు..

అంబేద్కర్ చౌరస్తా నుంచి ఊర్లో వెళ్లే రహదారిపై వాహనాలు ఆపడం వలన ట్రాఫిక్‌ని అతిక్రమించి తహసీల్దార్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, మున్సిపల్ ఆఫీస్ , ముఖ్యంగా ఆసుపత్రికి వెళ్లాలంటే ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. చాలా ఇబ్బంది పడుతున్నామని ప్రజలు , వాహనదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ట్రాఫిక్ విషయమై ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను

నవతెలంగాణ - ధన్వాడ

నారాయణపేట జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలిలని, అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ప్రభుత్వం ఇండ్లను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్య లపై రాష్ట్ర యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు.. సోమవారం నారాయణపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ సిక్త పట్నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నారాయణపేటజిల్లా అధ్య క్షులు లొట్టి శ్రీను మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై స్పందించి వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరిగిన దాడులపై దాడులను అరికట్టాలని , ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వెంటనే ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయాల నుంచి ఇంటి వరకు రాత్రిపూట రవాణా సదుపాయం కల్పించాలని విన్నవించారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా జర్నలిస్టులకు పెన్షన్ విధానం కూడా అమలు చేయాలని తెలిపారు. అక్రిడి టెషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్య దర్శి టీ. మాధవ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు యాదయ్య, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, కోశాధికారి లింగం, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఎజాజ్ సోఫీ, మోహన్ రాజ్, శివ, ఇమామ్, బాల్ రాజ్, కేవీ. నరసింహ, వి. శ్రీనివాసులు, ఏ. ఆంజనేయులు, వై. నర్సింలు, ఆనంద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బండారోత్సవం



నవ తెలంగాణ - ధన్వాడ

మండలంలోని హనుమన్ పల్లి గ్రామంలో మాదాసి కురువ బీరప్ప కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం బండారు ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు హోమం 11:00 గంటల బండారు కార్యక్రమం నిర్వహించి, బీరప్ప దేవునికి మొక్కులు చెల్లించుకుని, తమ గొర్రెలు, వ్యాపారాలు , చల్లంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం అన్న దాన, కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బంధుమిత్రులు, ఆడ పడుచులు, ఇంటి అల్లుండ్లు, తోటి మిత్రులు, ఒకరిపై ఒకరు , పసుపు బం డారు చల్లుకున్నారు. ఆవుల భీమరాజు మాట్లాడుతూ ఐదు సంవత్స రాలకు ఒకసారి ఎల్లమ్మ ,బీరప్ప బండారు ఉత్సవము ఆనవాయితీగా తాత, ముత్తాతల , తరాల నుంచి వస్తున్న ఆచారం బండారు ఉత్సవ కార్యక్రమాన్ని అన్నారు. మాదాసి కురువ కులస్తులు, వృత్తి గొర్రెల కాపరి, వలస జీవులుగా జీవిస్తున్నారన్నారు . తెలంగాణ ,ఆంధ్ర, ప్రాంతాల్లో ఎక్కువ గొర్రెలు మేపటానికి, వెళ్తారని, నలుమూలల, బొంబాయి వలస పోయిన ఎక్కడ జీతం ఉన్నా, ఇతర ప్రాంతాల్లో ఉన్న కూడా ఐదు సంవత్సరాలు ఒక్కసారి బండారు వేసుకోవడానికి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, జోగు వెంకటప్ప, కలప్ప , వెకటప్ప, కొండప్ప, బొజప్ప , యూత్ సంఘము సభ్య లకు, మరి వివిధ గ్రామా, మండలా, జిల్లాల నుంచి వచ్చిన కురువ, మాదాసి కురువ కులస్తులకు, పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వివిధ మండలాల నుంచి వచ్చిన మాదాసి కురువ కుల సంఘం సభ్యులు, రాష్ట్ర నాయ కులు మా దాసి కురువ బండారి మల్లేష్, రాచాల భీమరాజు, అశోక్ కుమార్, కట్టప్ప, కే గోవర్ధన్,పాతపల్లికురువబీరప్పబీరప్ప,ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ విగ్రహం ధ్వంసం

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో 167 వ జాతీయ రహదారిపై మినీ ట్యాంక్ బండ్ పైన కట్టె మైసమ్మ అమ్మవారి విగ్రహాలు ధ్వంసమైనట్లు గ్రామస్తులు ఎస్ఐ రాములుకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం రాత్రి నుండే విచారణ నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం మైసమ్మ అమ్మవారి విగ్రహాన్ని పరిశీలించారు. అనంతరం ట్యాంక్ బండుకు ఎదురుగా ఉన్న లలిత బేడర్స్ లో ఉన్న సీసీ కెమెరా పుటేజీని పరిశీలించారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని దుండగులను వదిలే ప్రసక్తే లేదన్నారు. ఎటువంటివారైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్తులు, యువకులు, పోలీస్ శాఖ వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
మంగళవారం | ఫిబ్రవరి 25, 2025 | www.navatelangana.com

సత్వరమే ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనికలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మంది రంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావులకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాల్వ నీటిని విడుదల చేయాలని..
అడిషనల్ కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని, ఒక్క నెలలో పంట చేతికి వస్తుందని, కాలువకు నీటిని వదలాలని బల్గేరా రైతులు సోమ వారం అడిషనల్ కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నీళ్లు ఉన్న మద్దెల బండ గ్రామం వరకే నీటిని వదలారని అన్నారు. చేతికి వచ్చిన పంట కండ్ల ముందే నాశనం అవుతుంటే అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 24 గంటల్లో తమ కాలువలకు నీళ్లు రాకుంటే పెద్ద ఎత్తున కలెక్టరేట్ ఎదురుగా నిరసన, ధర్నా నిర్వహిస్తామని అన్నారు . అడిషనల్ కల క్టర్ స్పందిస్తూ 24 గంటలో మీ గ్రామాల కాల్వలకు నీరు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసు గోపాల్, కురవ పల్లయ్య, సుంకన్న, కసర తిమ్మప్ప, నల్లగట్టు రాముడు, సిరనా గళ్ల అయ్యన, సిరనా గళ్ల బతలయ్య, నాగప్ప, కురువ గెంట బతలయ్య, తిక్కయ్య గాళ్ల బజారి, నల్లగట్టు చిన్న రాముడు, తాయప్పా, గద కండ్ల ఆనంద్, బసప్ప, చిన్న ఆనంద్, చాకలి నరసప్ప, కుర్వ నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో కలిసి ఆర్థిక అక్షరాస్యత పై కలెక్టర్ బీ. ఎం. సంతోష్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 24 నుంచి 28 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించి బ్యాంకు లావా దేవీలపై మహిళలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలకు పొదుపు, బ్యాంకులలో అకౌంట్ తెరవడం, బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం తదితర 65 అంశాలపై వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రంలో బ్యాంకర్లు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఎల్ డీ ఎం అయ్యప్ప రెడ్డిలతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బీమా సౌకర్యాలను వినియోగించుకోవాలి

- కౌన్సిలర్ ప్రకాష్



నవతెలంగాణ - గట్టు

సమాజంలోని ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలపై తప్పని సరిగా అవగాహన పెంచుకోవాలని కౌన్సిలర్ ప్రకాష్ కోరారు. సోమవారం గట్టు మండలం మాచర్ల సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలను నిర్వహించే క్రమంలో చాలా జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు చేసే క్రమంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు.బ్యాంకులు అందించే బీమా సౌకర్యాలను పీ ఎం ఎస్ బీ వై పీఎం జె జె బి వై ఏపీ వై తప్పని సరిగా ఉపయో గించుకోవాలని కోరారు. బీమా సౌక ర్యాలు ఉపయోగించుకునేటప్పుడు కచ్చితంగా నామినీ ఉండాలని సూచి ంచారు. నామ మాత్రపు రుసుంతో పేదలు బీమా పరిధిలోకి రావచ్చు ఈ బీమా వల్ల పేదలకు ఆర్థిక భరోసా దక్కుతుందని తెలిపారు. ఆర్థిక మోసాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. 1930 పై పూర్తి అవగాహన ఉండాలని కోరారు. మీకు తెలియకుండా మీ ఖాతాలో డబ్బు మాయం అయితే వెంటనే 1930కి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల..
అక్రమ వ్యాపారాలపై చర్యలు తీసుకోండి

- బొంకూర్ సురేష్ మహారాజ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ విధులకు వ్యతిరేకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్‌ను నిర్లక్ష్యం చేస్తున్నారని సురేష్ మహా రాజ్ జిల్లా విద్యా అధికారి కార్యాలయంలో సోమవారం సూపరింటెండెంట్ రామకృష్ణ కి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ ఉద్యోగ పరిమితులను ఉల్లంఘించి వ్యాపారాలలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. CCS Conduct Rules, 1964 - Rule 15 ప్రకారం ప్రభుత్వ ఉద్యో గులు వ్యా పారం చేయరాదన్నారు. ఐపీసీ సెక్షన్ 168 ప్రకారం ప్రభుత్వ ఉద్యో గుల వ్యాపార లావాదేవీలు నేరంగా పరిగణించబడతాయన్నారు. విద్యా ర్థులకు పూర్తి సమయం కేటాయించకుండా వ్యాపారాలకు ప్రాధాన్యం ఇస్తున్నా రని పేర్కొ న్నారు. అక్రమ సంపాదనను భాగస్వాముల పేర్లపై దాచుతూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను ఎగ్గొడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కలెక్టర్ బీ. ఎం సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ వర్కిం గ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు.. రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నిరసనలో భాగంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిరసన చేప ట్టారు.అనంతరం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయ కుల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఇక్కడ నెలకొన్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పూర్తిగా తీరే విధంగా చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.గిరిబాబు, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, జాతీయ కౌన్సిలింగ్ నెంబర్ రంగమని, ఈసీ మెంబర్ జాన్, నాగరాజు, ముకుందరావు, సురేష్, వెంకట్రావు, రామన్ గౌడ్, రాఘవ గౌడ్, ఆరిగిద్ద చారి, విజయ్, పరమేశ్వర్ నాయుడు, సుధాకర్, సుదర్శన్ గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని నిలువరించడంలో..
కాంగ్రెస్ విఫలం



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వీ రమణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రంలో విద్వేష రాజకీయాల ద్వారా బలపడాలని చూస్తున్న బీజేపీని నిలువరించడంలో కాంగ్రెస్ విఫలమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వీ రమణ అన్నారు . సోమవారం అల్లంపూర్ చౌరస్తాలో జీ. కే . ఈదన్న అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విభజన విద్వేష రాజకీయాలతో తెలంగాణ ప్రజలను విడదీసే ప్రయత్నం చేస్తున్న బీజేపీని నిలువరించడంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్రా నికి వ్యతిరేకంగా పోరాటం చేయడం లేదన్నారు. క్వింటాల్ ధాన్యానికి రూ.500ల నగదును బోనస్ గా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ రైతుల ఖాతాలలో ఎందుకు జమ చేయలేదని ప్రశ్నించారు. రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర లేక మిర్చి, శనగ వంటి పంటలు పొలాలలోనే ఉన్నాయని అన్నారు. ఆర్థిక పరిస్థితి పేరుతో సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి కూలీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ కోట్ల రూపాయల ప్రజాధనంతో అలంపూర్ చౌరస్తాలో ఏరియా ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన ఇంకా ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. నియోజకవర్గ వాసులకు అందు బాటులో ఆసుపత్రి ఉన్నా , కర్నూల్ కు వెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఎందుకు తీసుకువచ్చారో పాలకులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఏడాది ఒక్క అలంపూర్ నియోజకవర్గంలోనే 20 వేల ఎకరాల్లో రైతులు శనగ పప్పును సాగు చేస్తే ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని , దీంతో ఇక్కడి రైతులు ఆంధ్ర , కర్ణాటక ప్రాంతాలకు తక్కువ ధరకు శనగ పప్పును అమ్మి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే శనగ పప్పు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మార్కెట్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన కందుల నగదును ఇప్పటివరకు రైతుల ఖాతాలలో జమ చేయలేదని, వెంటనే కంది రైతుల ఖాతాలలో నగదును జమ చేయాలని డిమాండ్ చేశారు. అలంపూర్ చౌరస్తాలో బస్టాండ్ నిర్మిస్తామని చెప్పిన పాలకుల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జిల్లాలోని నాలుగు మున్సి పాలిటీ ప్రాంతాలలో పేదలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేక అల్లాడుతుంటే అధికార అండదండలతో అనధికారికంగా ప్రభుత్వ స్థలాలు, 10శాతం ల్యాండ్స్ కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తుంగభద్ర నీటిని తుమ్మిళ్లలో నిల్వ చేయక పోవడం వల్ల తుమ్మిళ్ల పథకం కింద ఉన్న భూములకు సాగునీరు అందదని, నీటిని తుమ్మిళ్లలో నిల్వ చేసిన తర్వాతే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణ నీటిని పూర్తి స్థాయిలో అందించి సాగు, తాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి పంటలకు పూర్తిస్థాయిలో సాగు నీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు , ఏ.పరం జ్యోతి , ఉప్పేర్ నరసింహ, నర్మద , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ బయోమెట్రిక్‌ను నవీకరించుకోవాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆధార్ కార్డు అన్ని సేవలకు కీలకమైనదిగా మారిందని, ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండి, తమ వివరాలు, బయోమెట్రిక్‌ను నవీకరిం చుకో వాలని జిల్లా కలెక్టర్ బీ.ఎం సంతోష్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి వీ.సీ ద్వారా యుఐడీఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు,పౌర సేవలు పొందా లంటే ఆధార్ అప్ డేట్ తప్పనిసరి అని అన్నారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవ లను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని పేర్కొ న్నారు. పుట్టిన శిశువు మొదలు కుని ఐదేళ్ల లోపు చిన్నారులందరికి తప్పనిసరిగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేసేలా తగిన చర్యలు తీసుకో వాలన్నారు. 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని సూచించారు. ఆధార్ కార్డులో చిన్నమార్పులకు నివాస ధ్రువపత్రం సరిపోతుందని, అయితే జన్మతేదీ సవరణకు తప్పనిసరిగా జన్మ ధ్రువపత్రం అవసరం అని స్పష్టం చేశారు. జనన ధ్రువపత్రాల జారీ ప్రక్రి యను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్లు ఆర్డీవోను ఆదేశించారు. విద్యార్థులు అపార్ కార్డు కోసం నమోదు చేసుకునే ముందు, వారి ఆధార్ వివ రాలు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లోని విద్యార్థు లందరి ఆధార్ బయోమెట్రిక్ ను అప్ డేట్ చేయిం చేందుకు తక్షణ చర్యలు తీసు కోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో జేఈఈ, నీట్ వంటి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవని సూచించారు. ఆధార్ నమోదు, అప్‌డేట్ కోసం మెగా క్యాంపులు నిర్వహించాలని సూచిం చారు. ఈ నవీకరణ ప్రక్రి యకు సంబంధించి ఆధార్ సేవా కేంద్రాలకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ డిస్ట్రిక్ మేనేజర్ ఆదేశిం చారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, ప్రాజెక్టు మేనేజర్ నరేష్, ఈ. డీఎం శివ, డీఎంహెచ్ఓ సిద్దప్ప, లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యప్ప రెడ్డి, డీడబ్ల్యుఓ సునంద, మున్సిపల్ కమిషనర్లు, మీసేవ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి

- ఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన 10 మంది బాధితుల ఫిర్యాదులను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీ లించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు , కొడుకులు తల్లిదండ్రులను చూడక పోవడం, అన్నదమ్ముల మధ్య బాగా పరిష్కార ఫిర్యాదులు, లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు, భర్త వేదింపులకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత ఎస్ఐ, సీ.ఐలను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై.మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చాగదోన గ్రామంలో వెలసిన రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా సోమవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ హాజరై కబడ్డీ పోటీలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమే నని, గ్రామాలలోని ఇలాంటి పోటీలను నిర్వహిస్తే క్రీడాకారులకు ఎంతో ఉత్సాహం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బుడ్డప్ప సునందు నాయకులు బాబు తిరుమల గౌడ్ , మహేశ్వర్ గౌడ్ , గురన్న శేషాద్రి , నాగరాజు , వీరేష్ , లక్ష్మణ్ , నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, క్రీడాకారులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురవ పల్లయ్య డిమాండ్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ పల్లయ్య మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ స్కూల్స్ అధిక ఫీజు లు వసూలు చేస్తున్నారని, బస్సులలో సీట్ల పరిమితి కంటే ఎక్కువగా విద్యార్థులను తరలించడంపై చర్య లు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం ఆగడాలు రోజురోజు కు పెరిగిపోతు పాఠశాలల్లో సరైన సదు పాయాలు లేకుండా విద్యార్హతలేని టీచర్లతో తక్కు వ జీతాలు ఇస్తూ నాణ్యమైన విద్యను అందించడం లేదన్నారు. కేవలం అధిగ ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థులను చిత్రహి ంసలకు గురిచేస్తున్నారన్నారు. తక్షణమే వారి పైన చర్యలు తీసుకోవాలని, ఎంఈఓల పర్యవేక్షణ కరువై ందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇయర్ ఎండింగ్ కా బట్టి స్కూల్ యజమాన్యాలు టెన్త్ క్లాస్ విద్యా ర్థులకు మొత్తం ఫీజు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తా మని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో బాత్రూమ్స్, టాయిలెట్స్, లెట్రిన్స్ రూమ్స్ పూర్తిస్థాయిలో లేవని, ఆట స్థలాలు లేవని, రోడ్ల పక్కన స్కూల్స్ ఉండడం వలన సౌండ్, ఎయిర్ పొల్యూషన్‌తో విద్యార్థులకు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొనే పరిస్థితి కొన్ని స్కూళ్లలో బాత్రూ మ్స్ లేకపోవడంతో టాయిలెట్ సమయంలో విద్యా ర్థులు బహిరంగ ప్రదేశాలలో గుంపులు, గుంపులుగా వెళ్లి మూత్ర విసర్జన చేస్తున్నారని వాపోయారు. సరిపడ టీచర్లు లేరని అన్నారు. ఫీజుల కోసం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నా రన్నారు. అయిజ లోని కృష్ణవేణి స్కూల్లో విద్యార్థినీ ఫీజు కోసం చితుకబాదిన పట్టించుకున్న వారు లేరని ఆందోళన వ్యక్తం చేశారు. డీఎడ్, బీ ఎడ్, టెట్ అర్హత లేని వారితో తక్కువ జీతాలు చెల్లించి నాణ్యత లేని విద్య ను బోధిస్తున్నారన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకొని ఫీజులు నియంత్రి ంచాలని డిమాండ్ చేశారు. స్కూల్ బస్సులలో పరిమిత సీట్ల కన్నా అదనంగా విద్యా ర్థులను గ్రామాల నుంచి బస్సులో నిలబెట్టుకుని తరలి స్తున్నారన్నారు. వెంటనే డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఈ బస్సుల పై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సీట్ల పరిమితికీ లోబడే విద్యార్థులను ఎక్కించాలని, తక్షణమే బస్సుల ఫిట్నెస్ లేని వాటిని సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు

- ముస్తాబైన ఆలయాలు
- యాత్రికలకు అవసరమయ్యే ఏర్పాట్లు పూర్తి
- ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్‌కుమార్

నవ తెలంగాణ - అల్లంపూర్

అలంపూర్ పట్టణంలోని బాల బ్రహ్మేశ్వర ఆలయంలో మంగళవారం నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 1వ తారీకు వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహ ణాధికారి పురేంద్ర కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాల బ్రహ్మేశ్వర ఆలయంలో ఉదయం 8గంటల నుంచి గో ప్రదక్షిణం, పుణ్యాహ వచనం, మహా గణపతి పూజ, ఋత్విక్ వరుణము, మహా కలశ స్థాప న నిర్వహిం చబడతాయని, అనంతరం సాయంత్రం 6గంటలకు ధ్వజా రోహణ కార్యక్రమం నిర్వహించబడుతుందని పురేంధర్ కుమార్ తెలిపారు. 26న మహా శివరాత్రి సందర్భంగా ఉదయం 5 30 నిమిషాల నుంచి అభిషేకములు, రాత్రి లిం గోద్భవ సమయంలో యామ పూజలు, శివ స్వాములచే ఆకాశ దీప ప్రజ్వలన ము, రాత్రి 2గంటలకు జోగుళాంబా బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల కళ్యాణో త్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఏర్పాట్లు పూర్తి..

మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలకు వచ్చే యాత్రికుల కోసం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయము నందు విద్యుత్ అలంకరణలు, చలువ పందిళ్ళు, చలి వేంద్రములు ఏర్పాటు చేశామని, యాత్రికులకు అవసర మయ్యే 20వేల లడ్డు ప్రసాదంను సిద్ధం చేసినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి పురేంద్ర కుమార్ తెలిపారు.

ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు..

మహా శివరాత్రి ఉత్సవముల ఏర్పాట్లను అలంపూర్ తహశీల్దారు మంజుల, మున్సిపల్ కమీషనర్ చంద్ర శేఖర్ రావు, ఎస్ఐ వెంకటస్వామి పరిశీలించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్, ఛైర్మెన్ బి. నాగేశ్వర్ రెడ్డి ఆలయంలో చేసిన ఏర్పాట్లపై అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జగదీశ్వర్ గౌడ్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు, ఎక్స్ అఫిషి యో సభ్యులు డి. ఆనంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



మంగలి షాపును తొలగించాలని..

- సామాజిక కార్యకర్త రంగన్న

ఖాజా హుస్సేన్ వాదనలో న్యాయం లేదు



నవతెలంగాణ - మల్దకల్

మంగలి షాపును తొలగించాలని ఖాజా హుస్సేన్ వాదనలో న్యాయం లేదని ఎల్కూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రంగన్న అన్నారు. మండలంలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రంగన్న సోమవారం అ యిజ మండలం తూంకుంట గ్రామాన్ని సందర్శించి నిజ నిజాలు తెలుసుకుని వారికి పూర్తిగా మద్దతుగా ధైర్యంగా ఉండాలని ఎవరికి భయపడవద్దని తెలిపారు. పేద ప్రజల మార్పు కోసం సోషల్ మీడి యాలో ప్రజల పక్షాన మాట్లాడుతున్న ఎల్కూరు రంగన్న సోషల్ మీడియా ద్వారా తూంకుంట మం గలి షాపు సమస్యను తెలుసుకొని ఆ సమస్యలోని నిజనిజాలను తెలుసుకునేందుకు ఎలుకూరు రంగన్న తూముకుంట గ్రామాన్ని సందర్శించారు. తూము కుంట గ్రామంలో గత మూడు తరాల క్రితం నుంచి అక్కడ పెంట గుంతలు ఎరువులు వేసుకొని ఆ పెంట గుంతల నుంచి పంట పొలాలకు తీసుకువెళ్లి పంటలు పండించుకున్నారన్నారు. గత 20 సంవత్స రాల క్రితం సర్పంచ్ ఆధ్వర్యంలో పెంట గుంతలు ఉండడం వల్ల ప్రమాదం జరుగుతుందని తూముకుంట గ్రామం సర్పంచ్ అనంతరెడ్డి ఆధ్వర్యం లో పూడ్చి వేయడంతో అక్కడ ఖాళీగా ఉన్న స్థలంని అప్పుడు పెంట వేసుకున్న గుంతల స్థలం గల హక్కు దార్లు ఇద్దరూ కలిసి రామ్‌రెడ్డి, తలారి తిమ్మన్న, వారిద్దరి గ్రామ పెద్దల సమక్షంలో అక్కడ మంగలి కిష్టన్నకు షాపులను స్వయంగా ఏర్పాటు చేసుకోమని 8 సంవత్సరాల క్రితమే చెప్పడం జరిగిందని, ఖాజా హుస్సేన్ ఆయన ప్రేరేపిస్తున్న వ్యక్తులు దౌర్జన్యంగా స్వార్థపూరితమైన ఆలోచనతో ఆ షాపు ఉన్న స్థలాన్ని కబ్జా చేయడం కోసం ఆ షాపులు ఉన్న స్థలాలను తీయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఖాజా హుస్సేన్ తూముకుంట గ్రామవాసి . కొంతమందిని ప్రేరేపించి వారి ద్వారా భయానికి గురిచేసి ఆ షా పును తొలగించకపోతే అంతు చూస్తామని బెదిరి ంపులకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామాలలో ఒంటరిగా ఉన్న కుటుంబాలకు ధైర్యంగా ఉండాలని, అందరూ మద్దతు పలకాలని కోరారు. మీ స్థల సమస్య పరిష్కరించే వరకు నేను పోరాడుతా అలాగే అందరం కలిసి పోరాడుదామని సూచించారు.